ప్రజాశక్తి

గురువారం 6 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

గొల్లపూడిలో పరిశ్రమ యంత్ర పరికరాల ప్రదర్శనను పరిశీలిస్తున్న మిషన్ శక్తి ఫౌండేషన్ అస్సాం టీమ్

గ్రామీణాభివృద్ధి సంస్థ పథకాలు అద్భుతం

- మిషన్ శక్తి ఫౌండేషన్ అస్సాం టీమ్
- గొల్లపూడిలో పరిశ్రమ యంత్ర పరికరాల ప్రదర్శన పరిశీలన

ప్రజాశక్తి - భవానీపురం : స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు అత్యద్భుతమని మిషన్ శక్తి ఫౌండేషన్ అస్సాం టీమ్ సభ్యులు కొనియాడారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు జరుగుతున్న వివిధ పథకాలను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన అస్సాం టీమ్ సభ్యులు గొల్లపూడిలోని టిటిడిసి భవనంలో నిర్వహించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ యంత్ర పరికరాల ప్రదర్శనలను పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపార పారిశ్రామిక రంగాల్లో కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేసి మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించే విధానాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాస్ మిషన్ శక్తి ఫౌండేషన్ అస్సాం టీమ్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పియంఇజిపి), ఫార్మైజేషన్

(మిగతా 6లో)

ఖరీఫ్‌కు ఊతం

- రెండు రోజుల్లో 11.32 సెమీ వర్షం
- అనుకూలించిన వాతావరణం
- 47 వేల ఎకరాల్లో వెద పద్ధతిలో వరి సాగు
- 9 వేల ఎకరాల్లో నారుమళ్ళు

ప్రజాశక్తి -కృష్ణాప్రతినిధి

గత రెండు రోజుల్లోనే కృష్ణా జిల్లాలో 11.32 సెంటీమీటర్ల మేర వర్షం కురిసింది. దీంతో వేడిగా ఉన్న వాతావరణం చల్లబడింది. ఖరీఫ్ సాగుకు సానుకూలంగా మారింది. వెద పద్ధతిలో సాగవుతున్న వరికి జీవం పోసింది. జిల్లాలో ఖరీఫ్ పంట సాగు విస్తీర్ణం పెరుగుతోంది.

జిల్లాలో అత్యధికంగా 4.27 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగుచేస్తారు. దీనిలో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. నెల రోజుల క్రితమే జూన్ మొదటి వారంలో కృష్ణా డెల్టాలోని కాల్వలకు ప్రభుత్వం నీరు వదిలింది. అయితే కొన్ని ప్రాంతాల్లోని కాల్వలకు జూన్ నెలాఖరుకు మాత్రమే నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ క్రమంలో పంటల సాగు నత్తనడకన సాగుతోంది. వేడి వాతావరణానికి బోర్ల కింద నీటి లభ్యత ఉన్న పొలాల్లో ముందస్తుగా పోసిన నారుమళ్లల్లో దాతు లోపాల వచ్చాయి. నారు ఎదుగుదల నిలిచిపోయింది. ఈ క్రమంలోనే జులై 3వ తేదీ సాయంత్రం, 4వ తేదీ రాత్రి కురిసిన వర్షాలు సాగుకు ఊతం ఇచ్చాయి. జూన్ నెలాఖరుకు కేవలం 17,500 ఎకరాలకు మాత్రమే పరిమితమైన సాగు మూడు రోజుల్లోనే 47 వేల ఎకరాలకు విస్తరించింది. 20,657.5 ఎకరాల్లో వరి నారుమళ్ళు (నర్సరీ) పెంచాల్సి ఉండగా, ఇప్పటి వరకు 9 వేల ఎకరాల్లో పెంచుతున్నారు. మిగతా ప్రాంతాల్లోనూ నారుమళ్ల సిద్ధం

(మిగతా 6లో)

రైతు సుభిక్షంతోనే అభివృద్ధి సాధ్యం

- మంత్రి జోగి రమేష్
- కెడిసిసిబి ఆధ్వర్యాన రైతు దినోత్సవ వేడుకలు
- ఉత్తమ రైతులకు రూ.10 వేల నగదు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రైతు సుభిక్షంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకే ప్రభుత్వం రైతును అన్ని విధాలుగా ఆదుకుంటోందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో నగరంలోని మాకినేని బసవ పున్నయ్య భవన్‌లో బుధవారం ఉత్తమ రైతులకు నగదు పురస్కారాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రైతు భరోసా కింద ప్రతి రైతు కుటుంబానికి రూ.12500లు, ధరల స్థిరీకరణ, వడ్డీ లేని రుణాలు, విపత్తు సహాయం, రైతు భరోసా ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. ఉచిత పంటల బీమా తదితర పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ రైతులకు దగ్గరగా నేరుగా ఆర్‌బికె ద్వారా విత్తనం నుండి పంట కొనుగోలు వరకు ప్రభుత్వమే దగ్గరుండి చేపడుతుందన్నారు. శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు దేశంలో ఏక్కడా లేని విధంగా ఎన్నో పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కెడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా సహకార రంగాన్ని ఎంతో బలోపేతం చేశామన్నారు. 425 సహకార సంఘాలు ఉండగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 184 సహకార భవనాలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రైతులకు లక్ష రూపాయల బీమా, వంశపారంపర్య ఆస్తులకు కూడా సహకార విద్యా దీవెన ద్వారా 25 లక్షల రూపాయలు విద్యా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. సంఘ సభ్యత్వం కలిగి ఉన్న వ్యక్తి మరణిస్తే మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఇస్తున్నామన్నారు. కెడీసీసీ బ్యాంకు దేశంలోనే ఐదో అతిపెద్ద డీసిసిబిగా గుర్తింపు పొంది ఉత్తమ అవార్డు పొందినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్, తిరువూరు శాసన సభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి, విజయవాడ తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, బ్యాంకు పాలకవర్గ సభ్యులు కొమ్మినేని రవి శంకర్, గుమ్మడపు రవీంద్ర రాణా, గడిదేశి పెద వెంకయ్య, పడమట సుజాత, భూక్యారాణి, బ్యాంకు సీఈవో శ్యామ మనోహర్ , ఆప్కాబ్ ఎండి ఆర్ఎస్ రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, రైతు సోదరులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ రైతులకు నగదు పురస్కారం అందిస్తున్న మంత్రి జోగి రమేష్

వన్‌టౌన్ పోలీసుల విస్తృత సోదాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్

వన్‌టౌన్ లోని అసాంఘిక శక్తులకు అవకాశం లేకుండా అక్రమ రవాణా, నిషేధిత పొగాకు, గంజాయి వంటి విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు విజయవాడ వన్‌టౌన్ పోలీసులు విస్తత సోదాలు చేపట్టారు. సీఐ రావి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలిసి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్జున్ వీధి నుండి మల్లిఖర్జునపేట వరకు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రావి సురేష్ రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికలపై నిఘా ఉంటుందన్నారు. అదేవిధంగా బైక్ రాష్ డ్రైవింగ్, ఈవ్ టీసింగ్ కు పాల్పడే ఆకతాయులపై నిఘా పెట్టామన్నారు. అలాగే స్థానిక ప్రజలతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్సైలు, టాస్క్ ఫోర్సు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రతీ వారం గృహ నిర్మాణాలపై సమీక్ష : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: గృహ నిర్మాణాలలో క్షేత్ర స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి గృహ నిర్మాణాల పనులు వేగవతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ యస్. ఢిల్లీరావు అన్నారు. జిల్లాలో జగనన్న గహ నిర్మాణాలు, జగనన్న సురక్ష, జగనన్న పాలవెల్లువ, జగనన్నకు చెబుదాం, జగనన్న విద్యా కానుక, వైఎస్సార్ బీమా, జిఎస్‌డబ్ల్యుఎస్, నాడు - నేడు పనుల ప్రగతి స్పందన అర్జీల పరిష్కారం పై స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ యస్. ఢిల్లీరావు మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జగనన్న కాలనీ లేఅవుట్లలో గహ నిర్మాణాల పనులు పూర్తిచేయడంలో శ్రద్ధ వహించాలని క్షేత్ర స్థాయి అధికారులతో మండల

అధికారులు తరచు సమీక్షించుకోవాలన్నారు. గృహ నిర్మాణాల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ చేసినప్పుడే పనులు వేగవంతం అవుతాయన్నారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్ల నుండి మండలవారి పనుల ప్రగతిపై కలెక్టర్ ఆరా తీశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయల పరిధిలో జరుగుతున్న క్యాంప్‌లను ప్రతీ రోజు పర్యవేక్షించాలన్నారు. స్పందన కార్యక్రమంలో నేటి వరకు 1,279 ఆర్జీలలో 1,052 పరిష్కారం అయ్యాయని మిగిలిన 227 ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఆర్జీలపై గ్రామ మండల స్థాయిలోనే వీలైనంత మేరకు ప్రజల సమస్యలు అక్కడక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా 67 ఆర్జీలు వచ్చాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిర్యాధులపై మండల అధికారులు ఫిర్యాదుదారుడు సంతృప్తి చేందే విధంగా స్పందించాలని కలెక్టర్ ఢిల్లీరావు మండల అధికారులను ఆదేశించారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ధ్రువపత్రాలు : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ధ్రువపత్రాలు అందచేయాలని నగర కమిషనరు కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. తూర్పు నియోజకవర్గంలో క్యాంపులు నిర్వహిస్తునటువంటి 18వ డివిజన్ సిమెంట్ గొడౌన్‌లోని 82, 83, 84 సచివాలయాలకు సంబంధించి, 20, 21 డివిజన్ క్రిష్ణలంక ఎపిఎస్ఆర్ఎం స్కూల్, కొత్త కమిటీ హాల్‌లో 100, 101, 103, 106, 107 సచివాలయాలకు సంబంధించి జగనన్న సురక్ష క్యాంపు బుధవారం జరిగింది. జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా వలంటీర్లు చేసిన సర్వేలో ఈ సచివలయాల పరిధిలో దాదాపు 2700 మందికి సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందలేదు అని వారి దష్టికి తీసుకురాగా వారందరికీ ఇన్‌కం, కుల ధ్రువీకరణ,మరణ జనన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ప్రతి యింటిని సందర్శించి అర్హులైన అందరిని గుర్తించి వారికి అవసరమైన ధవపత్రాలు అందచేసి వారికి లబ్ది చేకూరేలా చేసే కార్యక్రమం అని అన్నారు. ప్రజలందరూ వాలంటీర్ల ద్వారా జరుగుతున్న సర్వేలో పాల్గొనాలని, వారికి అవసరమైన పత్రాలు ఉచితంగా పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సింగ్‌నగర్: జాతీయ మహిళా సమైఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ) 62వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధమ మహాసభ మహిళా సమైఖ్య నగర నాయకురాలు దర్శనపు పుష్పవతి అధ్యక్షతన బుధవారం జరిగింది. ప్రకాష్ నగర్ మూడు బొమ్మల సెంటర్ వద్ద జరిగిన ఈ మహాసభలో మహిళా సమైక్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం పనిచేయకుండా కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేలా అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారు. మహిళలపై లైంగిక దాడులు పెరిగాయన్నారు. మరొక పక్క నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు పెరిగి ఆకాశం అంటుతున్నాయని తెలిపారు. మహిళల సంక్షేమం పట్టని ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. మహిళా శక్తిని చూపించాల్సిన సమయం ఆసన్నమైందని, ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాలని అన్నారు. మహిళా సమాఖ్య నగర నాయకులు, మాజీ కార్పొరేటర్ తమ్మిన దుర్గా మాట్లాడుతూ మహిళా సమైఖ్య నిరంతరం స్థానిక సమస్యలపై, మహిళలకు అండగా ఉంటూ, రక్షణగా నిలుస్తుందన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ రాజేశ్వరి, లంక నారాయణమ్మ గౌరవ అధ్యక్షులుగా డి పుష్పావతి, కోశాధికారి పోతిరెడ్డి జయమ్మ, ఉపాధ్యక్షులుగా పలివెల్లి పైడమ్మ, పి బిందు, గొర్రెల అను, కోటేశ్వరమ్మ, శాంతి, సహాయ కార్యదర్శులుగా పీ నీరు, తిరుపతమ్మ, విజయ, సువార్తమ్మ, వి రమణమ్మ, జి రజిత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కె.వి భాస్కరరావు, లింగాబత్తుల శివ, లక్ష్మయ్య, సీతారావమ్మ, రవణమ్మ, పార్వతి పాల్గొన్నారు.

చందర్లపాడులో జగనన్న సురక్ష

ప్రజాశక్తి-చందర్లపాడు: సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రత్యేక క్యాంపులలో అందే వినతులను అత్యంత వేగంగా పరిష్కరించే ఉద్దేశంతో సురక్ష అమలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టరర్ మొండితోక జగన్‌మోహన్‌రావు అన్నారు. ముప్పాళ్ల గ్రామ సచివాలయం-2 , చందర్లపాడు గ్రామ సచివాలయం-3 పరిధిలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో పని చేస్తున్నాం అర్హులైన ఉండి ఏ ఒక్కరూ కూడా పలానా సేవలు కాని, పలానా లబ్ధి కాని అందలేదు అని చెప్పే అవకాశం ఉండకూడదన్న ఉద్దేశంతో సురక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. నాలుగేళ్లలో పరిస్థితిని పూర్తిగా మార్చేసామన్నారు. ఎక్కడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, వివక్షకు తావు లేకుండా పారదర్శక పౌరసేవలు అందించడం వైయస్ జగనన్న ప్రభుత్వంలోనే ప్రారంభమైందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా, ఎప్పుడూ చూడని విధంగా పేదల పట్ల ఇంతగా ప్రేమ

చూపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముక్కపాటి నరసింహారావు, మునగాలపల్లి సర్పంచ్ గంగూరిబాబు, చందర్లపాడు సర్పంచ్ కస్తాల పున్నమ్మ, సొసైటీ అధ్యక్షులు నల్లాని అయ్యన్న, రాయల జానకిరామయ్య, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, ఎంపిటీసీ కోట సత్యం, పెద్దబ్బాయి, నల్లాని శ్రీనివాసరావు, వేల్పుల ప్రసాద్, బొబ్బిళ్ళపాడు ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, బుగ్గినేని సురేష్, ఎమ్మార్వో సుశీల ేవి తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో ఈ-ఆటోలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో చెత్త రవాణాకు వినియోగించనున్న (ఎలక్ట్రికల్) ఈ -ఆటోలను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు బుధవారం ప్రారంభించారు .నందిగామ పట్టణానికి 9 ఈ- ఆటోలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధడ సంకల్పమని.. అదే లక్ష్యంతో చిన్న మున్సిపాలిటీల్లోనూ చెత్త సేకరణకు పర్యావరణహితంగా ఉండే విద్యుత్తు ఆటోలను ప్రవేశపెట్టారన్నారు. తద్వారా ఆ మున్సిపాల్టిలకు నిర్వహణ భారం కూడా తగ్గుతుందని తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72 కోట్లతో 123 మున్సిపాలిటీల్లో 40 లక్షల కుటుంబాలకు తడి, పొడి చెత్త సేకరణకు గాను వేర్వేరు రంగుల డబ్బాలను అందజేశామని గుర్తు చేశారు. పెద్ద, చిన్న మున్సిపాలిటీల్లో వీధులన్నీ శుభ్రంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. పారిశుధ్య సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు మునిసిపాలిటీలో ఇంటింటి చెత్త సేకరణ కోసం ఎలక్ట్రికల్ ఆటోలను వినియోగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు

దొంతి రెడ్డి దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్లా బ్రహ్మేశ్వరరావు, చిరుమామిళ్ల చిన్ని, కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కిరణ్, తానూరి రాము, షేక్ ఖాలిక్, మారం అమరయ్య, యాకుబ్ అలీ, గుడివాడ సాంబశివరావు, బాపట్ల సాంబయ్య, బండారు శేషు, మందా మరియమ్మ, కర్రి రవీంద్ర, కో ఆప్షన్ సభ్యులు మన్నెం దాసు, షేక్ జాఫర్, పిల్లి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

అమ్మో.. టమోటా..!

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మార్కెట్లో టమాటా ధర మండిపోతుంది. గత కొన్ని రోజులుగా కిలో ధర రూ. 100 ఇప్పుడు రూ.150కి ఎగబాకింది. దీంతో వినియోగదారులు పరేషాన్ కు లోనవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టమాటా ధరలు భగ్గుమంటున్నాయి. సామాన్యుడు టమాటాలు కొనే పరిస్థితి కనిపించడం లేదు. గత కొన్ని రోజులుగా కిలో రూ.100 పలికిన టమాటా, పలు ప్రాంతాల్లో ఇప్పుడు రూ. 150 కూడా దాటిపోయింది. జిల్లాలో కిలో టమాటా కొనాలంటే రూ.150 చెల్లించాల్సిందే. మరి కొన్ని ప్రాంతాల్లో టమాటాలు కిలో ఒక్కింటికి రూ.120 నుంచి రూ.150 వరకు పలుకుతున్నాయి. టమాటాల వినియోగం పెరగడం, కొరత ఏర్పడడం వంటి కారణాలతో ధరలు మండిపోతున్నాయని అధికారులు చెబుతున్నారు. అనేక రాష్ట్రాల్లో టమాటాలు తగ్గింపు ధరలతో ప్రజలకు అందించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఏపీలోని రైతు బజార్లలో కిలో రూ. 50కే అందించాలని ప్రభుత్వం అధికారులను. ఆదేశించడం తెలిసిందే. ఆ రేటుకు టమాటాలు అందించే పరిస్థితి కనిపించడం లేదు. మార్కెట్లో వ్యాపారులు ధరలు పెంచేశారు. అదేమంటే విజయవాడ మార్కెట్ లోనే ధరలు పెంచడం జరిగిందని చెబుతున్నారు. మధ్యప్రదేశ్ నుండి టమాటాలు ఎక్కడకు ఎక్కువగా వచ్చేవని ఇప్పుడు పెద్దగా రాకపోవడంతో ధరలు పెంచారని అంటున్నారు. కొంతమంది వ్యాపారులు బ్లాక్ చేసి టమాటా ధరలు విపరీతంగా పెంచి దోపిడీ చేస్తున్నారని వాదన ఉంది.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ మండలం లింగవరం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. డాక్టర్ రవి శంకర్ అయ్యనార్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, విజయవాడ విజిలెన్స్ అధికారులు పి.డి.యస్. బియ్యం అక్రమ రవాణా పై నిఘా ఉంచి బుధవారం రీజినల్ విజిలెన్స్ %ట% ఎన్ఫోర్స్మెంట్ అధికారి కనక రాజు పర్యవేక్షణలో విశ్వసనీయ సమాచారం అందడంతో అధికారులు సివిల్ సప్లయ్ అధికారులతో కలిసి గుడివాడ మండలం, లింగవరం గ్రామమంనందు వెంకట పద్మావతి ట్రేడర్స్ లో తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణా చేయుచున్న 18.250 టన్నుల పి.డి.యస్. బియ్యం, పి.డి.యస్. బియ్యం అక్రమ రవాణా చేయుటకు వినియోగిస్తున్న హనుమాన్ జంక్షన్ కు చెందిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి లారి సప్లయర్ వారి లారి నెం.%ూా05ుణ% 6989 ని సీజ్ చేశారు. తనిఖిలో భాగంగా, కనక రాజు, మాట్లాడుతూ అక్రమ పి.డి.యస్. బియ్యం వ్యాపారల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రీనివాసరావుకు ఉత్తమ రైతు అవార్డు

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) : రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని కష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఉత్తమ రైతులకు అవార్డు ప్రతి సంవత్సరం ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని 54 మండలాల్లో మండలానికి ఒకరి చొప్పున ఉత్తమ రైతు అవార్డు ఎంపిక జరుగుతుంది. బాపులపాడు మండలం నుండి రంగన్న గూడెంకు చెందిన పిసిసిఎస్ మాజీ అధ్యక్షుడు కసుకుర్తి శ్రీనివాసరావుకు ఈ అవార్డు లభించింది. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన కృషికి ఈ అవార్డు లభించడంతో ఆ గ్రామంలోని నాయకులు, రైతులు అభినందనలు తెలియజేశారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

- కృష్ణా జిల్లా ఎస్‌పి పి.జాషువా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : నేరాలలో ముద్దాయిలపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ తెరుస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పి జాషువా హెచ్చరించారు. స్థానిక ఇనకుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన సంఘటనలపై ఎస్పీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు క్రిమినల్ కేసులు ఇనుగుదురు పిఎస్ నమోదు చేసి పూర్తి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. దర్యాప్తు అనంతరం 16 మంది ముద్దాయిలను అదుపు లోనికి తీసుకోవడం జరిగిందన్నారు. మచిలీపట్నం, కాలేఖన్ పేటకు చెందిన కొంత మంది ఆకతాయిలు మద్యం సేవించి అనుమతులు లేని ర్యాలీని నిర్వహించుకోవాలని బయటకు వచ్చారని తెలిపారు. ఒక చట్ట వ్యతిరేక గుంపుగా ఏర్పడి కత్తులు, మారణాయుధాలతో కొందరి యువకులపై దాడి చేసి, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి గంటల వ్యవధిలోనే ముద్దాయిలను అదుపులోనికి తీసుకొని విచారణ చేశామన్నారు. సమాజంలో క్రమశిక్షణగా మెలగాలని యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ వర్గాల మధ్య సామరస్యానికి భంగం కలిగేలా ప్రవర్తించేవారిపై చట్టాన్ని పదునుగా ప్రయోగిస్తామని స్పష్టం చేశారు.

పేద వర్గాలకు రక్ష 'జగనన్న సురక్ష'

మొవ్వలో...

అవనిగడ్డలో..



గుడ్లవల్లేరులో..

ప్రజాశక్తి - మొవ్వ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన "జగనన్న సురక్ష"కార్యక్రమంతో పేదలు 11 రకాలైన సర్టిఫికెట్లను ఉచితంగా పొందే అవకాశం ఏర్పడిందని పామర్రు శాసనసభ్యులు కైలేఅనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం అవురిపూడి సచివాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ ప్రసంగించారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి అవసరాలను బట్టి సచివాలయాలలోనే మంజూరు చేసే ధవపత్రాలుతో ఎంతో సమయం కలిసి వస్తుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరు తమ అవసరమైన సర్టిఫికెట్ల విషయంలో వాలంటీర్లు దష్టికి తెచ్చి వారి సేవలు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ ఏనుగు ఝాన్సీ లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, తహశీల్దార్ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి సుధాప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి డేగల ఝాన్సీ లక్ష్మి, మాజీ సర్పంచ్ ఏనుగు మోహనరావు, పాలంకిపాడు సర్పంచి భర్త ఈడే రామకష్ణ, మండల కన్వీనర్ ఆంజనేయులు, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు,వీఆర్వో కే శ్రీనివాసరావు లతోపాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు జగనన్న సురక్ష కార్యక్రమమే నిదర్శనమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. అవనిగడ్డ సచివాలయ పరిధిలో సురక్ష కార్యక్రమం బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ అవనిగడ్డలో 625 మందికి నూతనంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. జగన్ వల్లే ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. పారదర్శకంగా ప్రతి పేద వాడిని ఆదుకోవాలని 64 రకాల కార్యక్రమాలను పేద ప్రజల కోసం చేపట్టినట్లు చెప్పార.ు జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల లో 98 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. కరోనా సంక్షోభం వల్ల రెండు సంవత్సరాల పాటు అభివృద్ధి జరగలేదన అయినప్పటికీ ప్రజల సంక్షేమ విషయంలో ఎక్కడ రాజీ పడకుండా వారు కరోనా ప్రభావం వల్ల నష్టపోకుండా ఆదుకున్నారని గుర్తు చేశారు. గడచిన ఈ రెండేళ్ల నుండి పాలన గాడిలో పడి రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. దీనిని అర్థం చేసుకోలేని ప్రతిపక్షాలవారు నానయాగి చేస్తున్నారని, రోడ్లన్నీ పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందన్నారు. ఆర్థిక సంపన్నుల కోసం జగన్మోహన్ రెడ్డి ఆలోచించడం లేదని కేవలం పేదలు బడుగు బలహీన వర్గాలను అభివద్ధి చేసేందుకే ఆయన ఆలోచన చేస్తున్నారని ఆ విధంగానే సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. అందువల్ల తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోకపోతే రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని ముఖ్యంగా పేద ప్రజలకు తీవ్ర నష్టమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన సర్టిఫికెట్లు మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఇన్చార్జ్ ఎంపిడీవో పి శైలజ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపిపీ తుంగల సుమతిదేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపిటీసీ సభ్యులు అవనిగడ్డ స్వర్ణకుమారి, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని అర్హుల కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఘంటసాల 1, 2 గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఘంటసాల 1, 2 సచివాలయాల పరిధిలో 431 రకాలైన సర్టిఫికెట్లు మంజూరు కాగా వాటిని లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఎంపీపీ వేమూరి రజినీ కుమారి, ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కష్ణ, ఎంపీటీసీలు దిరిశం వెంకట లక్ష్మీ, కొలుసు ఝాన్సీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** సురక్ష పథకం ద్వారా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా సొంతం చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కవుతరం పిఎసిఎస్ అధ్యక్షులు వడ్లమూడి నాగమోహన్ చిన్ని అన్నారు. మండలంలోని కవుతరం సచివాలయం వద్ద సురక్ష పథకం ద్వారా127 మంది లబ్ధిదారులకు వారికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఈడే లక్ష్మి, శీర భవాని, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, ఎండిఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి ఉయ్యూరు మండల తహసిల్దార్ మస్తాన్రావు కోరారు. మండలంలోని బోల్లపాడు గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి అర్హత పత్రాలను అందజేశారు. సందర్భంగా తాసిల్దార్ మస్తాన్రావు,ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ప్రభుత్వ సేవలను ప్రజల ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మూరు సురేష్ రెడ్డి, ఎంపీటీసీ తుమ్మూరు గంగారత్నం, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో ఉన్న సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చినబాబు, ఎంపీటీసీ పేటేటి వీరబాబు, కందుల నాగేశ్వరావు, జొన్నలగడ్డ పాండురంగారావు, నాగార్జున బంటుమిల్లి తాసిల్దార్ అధికారులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

రోడ్డును పరిశీలిస్తున్న సర్పంచ్, తదితరులు

ప్రాధాన్యతా క్రమంలో పనులు: సర్పంచ్

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : బాపులపాడు గ్రామంలో హనుమాన్ నగర్ ఏరియాలో జరుగుతున్న అభివద్ధి, పారిశుధ్య పనులను సర్పంచ్ సరిపల్లి కమలా కిరణ్, వార్డు సభ్యులు తాడిసెట్టి శ్రీనివాసరావు , పంజుగల సీత, ఎంపీటీసీ సభ్యురాలు మత్తి లక్ష్మి మాధవి లతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమల కిరణ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో నిధుల లభ్యతను బట్టి చేసుకుంటూ వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పంజుగల నాగరాజు,ఇఓ ప్రసాద్ పాల్గొన్నారు.

పులిగడ్డలో 'జనంలోకి జనసేన'

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ ఆధ్వర్యంలో గత ఏడు రోజుల నుండి నిర్వహిస్తున్న జనం లోకి జనసేన కార్యక్రమం మండల పరిధిలో పులిగడ్డ శివారు రేగులంక గ్రామంలో ఏడవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు పూ షడపు రత్న గోపాల్, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, పులిగడ్డ గ్రామ కమిటీ మోపిదేవి కోడూరు అవనిగడ్డ మండల కమిటీ సభ్యులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి పెదపారుపూడి : గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆ శాఖ మండల అసిస్టెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1979 జూలై 5వ తేదీన గహ నిర్మాణ సంస్థ నిర్మించటం జరిగిందని నేటికీ 44 సంవత్సరాలు నుండి 45 వ సంవత్సరంలోకి ప్రవేశించిందని అన్నారు. ఆ రోజులలో పూరీ పాకలు నిర్మించుకోవడానికి పేద ప్రజలకు రూ300లు ప్రభుత్వం సంస్థ ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందించిందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రూ1,80,000లు ఇంటి నిర్మాణం కొరకు అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 80 లక్షల పైబడి ఇల్లు నిర్మించి పేద ప్రజలకు అందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నట్లు ఏఈ తెలిపారు.

మహిళా మార్ట్‌ల ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-కంచికచర్ల

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళా మార్టులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహించటం అభినందనీయమని ఒరిస్సా అధికారుల బృందం కొనియాడారు. ఒరిస్సా రాష్ట్రంలో కూడా ఇలాంటి మార్టులు ఏర్పాటు చేసి మహిళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తామన్నారు. స్వయం సహాయక సంఘాలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో గొల్లపూడి, కంచికచర్ల, చందర్లపాడు ఏర్పాటు చేసిన మహిళా మార్టులను ఒరిస్సా రాష్ట్రానికి చెందిన యునైటెడ్ నేషనల్ పాపులేషన్ పండ్, మహిళా సంఘాలు అధికారులు, సందర్శించారు. ఈ సందర్భంగా మార్టులు నడుపుతున్న విధానం, లాభ నష్టాలు గురించి డ్వాక్రా మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు గ్రూపులు గా ఏర్పడి మహిళలు ప్రభుత్వ ప్రోత్సాహంతో వివిధ రకాల షాపులు మాల్స్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఈ మార్టు మహిళలు అందరూ గ్రూపులుగా ఏర్పడి ఇలాంటి మార్ట్‌లు ఏర్పాటు చేయడం సాహసమే అవుతుందని, సాధారణంగా డీ మార్ట్, రిలయన్స్, వివిధ ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేసే మార్ట్‌లను ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసి మార్టులను నడపడం మహిళలు ముందంజలో ఉన్నారని తెలిపారు. చేయుత మార్ట్‌లో అందిస్తున్న పచారీ సరుకులు, సిబ్బంది పనితీరును ప్రశంసించిన ఒరిస్సా అధికారులు, మహిళలు స్వయం శక్తితో ఎదుగుతున్నరని, మహిళా మార్ట్‌లలో బయట మార్కెట్ ధర కంటే ఇక్కడ తక్కువ ధరలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందిస్తున్నారని, దీని వల్ల ప్రజలు కూడా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరిస్సా రాష్ట్రంలోని యునైటెడ్ నేషనల్ పాపులేషన్ పండ్ సంస్థ అధికారులు, ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు, రాజా ప్రతాప్, శోభారాణి, రాజా శ్రీ, ఎపిఎం భాస్కరరావు, మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మావతి, ముత్యాల రోజు రమణి, పుల్లమ్మ, సిసిలు యశోధ, నరశింహారావు, అరుణా, రమణ పాల్గొన్నారు.

కంచికచర్ల మహిళా మార్ట్‌ను సందర్శించిన ఒరిస్సా మహిళా అధికారులు

ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రక్కన ఏర్పాటు చేసిన టిడ్కో హౌసింగ్ స్పెషల్ సెల్ (రిజిస్ట్రేషన్ సెల్), కొత్త బిల్డింగ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ సెల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సింగ్‌నగర్ వాంబే కాలనీలోని హౌసింగ్ పథకం రిజిస్ట్రేషన్ గహాలకు సంబంధించి ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై అధికారులు, సిబ్బంది లబ్దిదారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అతితక్కువ టైంలో రిజిస్ట్రేషన్ ప్రాసెస్ జరగాలని అన్నారు. పూర్తి డాకుమెంట్స్ ఉన్న లబ్ధిదారులకు టోకెన్లు జారీచేసే క్యూ పద్ధతి పాటించే విధంగా చూడాలని అదేశించారు. ప్రజలు నేరుగా వచ్చి వారి సమస్యలను జాయింట్ డైరెక్టర్ అమత్ అధికారికి వివరించి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అన్నారు. సింగిల్ విండో సిస్టమ్ ద్వారా రిజిస్ట్రేషన్ ఇళ్ళకు సంబందించి అన్ని అంశాలను పరిష్కరించుట జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో (103) పురసేవ కేంద్రం లోని కాష్ కౌంటర్ ను పరిశీలించి లబ్దిదారులకు అతితక్కువ టైంలో సేవలను అందించాలన్నారు. వారికి కుడా టోకెన్లు జారీ చేసి క్యూ పద్ధతి పాటించేలా చూడాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా తదితరులు పాల్గొన్నారు.

భూములకు వేలం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వేదాద్రిలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములు 43.14 ఎకరాలకు బుధవారం జగ్గయ్యపేట గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి జయప్రకాష్‌బాబు పర్యవేక్షణలో దేవస్థాన కార్యాలయంలో కౌలు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. సదరు కౌలు భూములకు రూ.1,25,500 ఆదాయం వచ్చిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి ఎస్.హేమలతదేవి తెలిపారు.

వేధింపుల కేసులో భర్తకు జైలు, జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ: భార్యను వేధించిన కేసులో భర్తకు జైలు శిక్ష పడింది. పటమట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడైన తన్నీర్ మనోజ్‌పై నేరం రుజువైనందున బుధవారం స్థానిక నాల్గవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ డి.శేషయ్య నిందితుడుకి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదికి కష్ణా జిల్లా పెనమలూరు మండలం కామయ్య తోపు ఎరియాకు చెందిన తన్నీర్ మనోజ్ అను వ్యక్తితో 2016 మార్చి 23న వివాహంజరిగింది. కొద్దిరోజులు తన భర్త ఉద్యోగ రిత్యా తమిళనాడు లో ఉండగా, ఆ సమయంలో తన భర్త తనను మానసికంగా ,శారీరకంగా హింసించడం జరిగిందని బాధిత భార్య తెలిపింది.ఆ తరువాత కూడా భర్త కుటుంబ సభ్యులు అన్ని రకాలుగా హింసించినట్లు బాధితురాలు తెలిపింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. విచారణ అనంతర నిందితుడు తన్నీర్ మనోజ్‌పై నేరం రుజువైనందున నాల్గవ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ డి.శేషయ్య నిందితుడుకి ఒక సంవత్సరం జైలు శిక్ష రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మిగిలిన వారిపై కేసు కొట్టివేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.పద్మ సమీరా, సియమ్ఎస్ ఇన్‌స్పెక్టర్ అప్పటి పటమట సబ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో ఐదుగురు సాక్షులను విచారించారు.

విద్యుత్ బిల్లుల చెల్లింపునకు ఇబ్బందులు

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల ఒకటో తేదీ నుండి లక్ష్మీపురంకు తరలిన విద్యుత్ కార్యాలయాలను తరలించడంతో కరెంట్ బిల్లు కట్టడానికి మూడు కిలోమీటర్లు ఉండటంతో తిరువూరు ప్రజలకు కష్టాలు ప్రారంభమయ్యాయి. గత నెలాఖరు వరకు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న కరెంటు ఆఫీస్ బిల్డింగ్ లో విద్యుత్ బిల్లులు కట్టించు కునేవారు. ఇపుడు ఈ బిల్డింగ్‌ను లక్ష్మీపురం లోని సబ్ స్టేషను పక్కన నూతనంగా నిర్మిం చిన భవనములోకి మార్చటంతో వినియో గదారులు అక్కడకి వెళ్ళవలసి వస్తుంది. తిరువూరు నుండి రాను మూడు పోను మూడు మొత్తం అరు కిలో మీటర్లు ప్రయా ణించి వినియోగదారులు తమ బిల్లులు చెల్లించాలి. లేదంటే అధిక మొత్తం కమీషన్ సమర్పించి మీసేవా కేంద్రాలలోచెల్లించాలి. పొరుగున ఉన్న గంపలగూడెం మండలంలో తునికిపాడు, భగవానులపురం వంటి మార మూల ప్రాంతాలకు కూడా మండల కేంద్రం నుండి కరెంట్ బిల్ కలెక్షన్ ఏజెంట్లు వెళ్ల తుంటే ఇక్కడ మాత్రం పట్టణం నుంచి పల్లె టూరుకు బిల్ కలెక్షన్ కేంద్రాన్ని తరలించటం వినియోగదారులను తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తున్నారు.

తిరువూరులో గంజాయి జోరు

ప్రజాశక్తి-తిరువూరు

గంజాయి విక్రయాలు తిరువూరు పట్టణంలో బహిరంగంగా సాగుతుండటంతో పోలీసులు పలువురు యువకులను బుధవారం అదుపులోకి తీసుకుని విచారణ జరుపతు న్నారు. అయితే అయువకులు గంజాయి సేవించే వారు కావడంతో ఎవరివద్దకొన్నారు, అమ్మేవారీ పేర్ల వివరాలను వారినుండి సేకరిస్తున్నారు. ఇదిలావుంటే గంజాయి విక్రయదారులు కళాశాల విద్యార్థులను, యువకులను, కార్మికులను లక్ష్యంగా చేసుకు ని అమ్మకాలు జోరుగా చేస్తున్నారు. దీంతో గంజాయి మత్తులో పలువురు నేరాలకు పాల్పడుతున్నారు. ఇటీవల పెరిగిన రోడ్డు ప్రమాదాలకు సైతం గంజాయి బ్యాచ్ కార ణమని పోలీసులుగా భావిస్తున్నారు. మత్తులో అపరిమిత వేగంతో ద్విచక్ర వాహనాల చోదకులు రోడ్డు ప్రమాదాలకు కారణమౌ తున్నారనే ఆరోపణలున్నాయి. కళాశాలలు, హొటల్స్ కేంద్రాలుగా జరుగుతున్న గంజాయి అమ్మకాలు నియంత్రించి యువతను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని గరికపాడు చెక్ పోస్ట్ వద్ద మంగళవారం రాత్రి తెలంగాణ నుండి తరలిస్తున్న మద్యం వాహనాన్ని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గరికపాడు చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. వాహనంలో దొరికిన 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అధికారులు వాహనదారుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ

సైబర్ క్రైమ్, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలపై విద్యార్థుల్లో పోలీసులు అవగాహన కల్పించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తేలప్రోలు బాపనయ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లోని విద్యార్థినీ విధ్యార్థులకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించారు. పోక్సోయాక్ట్ గురించి, డైయల్ 100, 112 , దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండట తదితర పలు విషయాలపై దిశ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించారు. అంతేగాక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ , తరాపేట మాడపాటి క్లబ్ సెంటర్ ఏరియాల లోని వివిధ ప్రదేశాలలో ప్రజలకు, పోలీస్ అధికారులు , సిబ్బంది చేరువ వాహనం ద్వారా పైన తెలిపిన వాటితో పాటు చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలపై, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియు నుండి సిఐటియులో చేరిక

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్‌లో బుధవారం విజయవాడ తూర్పు నగర ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విజ్జి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న విధానాల వల్ల ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మోటార్ వెహికల్ యక్ట్, వెహికల్ చట్టాన్ని తీసుకొచ్చారని, రాజ్యాంగానికి 42 సార్లు చట్ట సవరణ చేసి అదనంగా కొత్త సవరణలు తీసుకొచ్చారని, యాధృచ్ఛికంగా జరిగే ప్రమాదాలకు డ్రైవర్లకు ఏడు సంవత్సరాలు కఠిన జైలుశిక్ష పడే విధంగా చట్టం చేశారని మండిపడ్డారు. జీవో నెంబర్ 21 మోటార్ వెహికల్ యాక్టు, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి వినాశకర విధానాలను ఆటో రంగ కార్మికులు ఐక్యమత్యంతో ఎదుర్కొనకపోతే తీవ్రంగా నష్టాపోతారని అన్నారు. ఆటో కార్మికులను సంక్షేమ బోర్డు ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిఎస్‌టి, ఎస్‌జిఎస్‌టి పేరుతో ఇందనపు ఛార్జీలు అధికంగా పెంచడం వల్ల ఆటో రంగం పూర్తిగా కుదేలైందని, మరోపక్క నిత్యావసర ధరలు పెరిగాయని, ఆదాయ వనరులు తగ్గాయని చెప్పారు. అనంతరం ఐఎఫ్‌టియు నాయకులు గంగాధర్‌తో పాటు పలువురు కాశీనాథ్ సమక్షంలో సిఐటియులో చేరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు రాజు, తూర్పు సిటీ నగర ఆటో వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రూబెన్ కుమార్, పాలిసెట్టి వెంకన్న, విజ్జి చిన్నారావు, పైడిరాజు రామకృష్ణ, అనిల్‌కుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సిఐటియులో చేరుతున్న పలువురు ఆటో కార్మికులు

ప్రాధాన్యత క్రమంలో భవన నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డా.వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్స్, డిజిటల్ లైబ్రరీలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ సెంటర్ల భవన నిర్మాణాలను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆయన జిల్లా పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు, గడప గడపకు మన ప్రభుత్వం పనులు, నాడు-నేడు కార్యక్రమం పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించిన ఆయన నిర్ణీత సమయానికి పూర్తి చేయాల్సిన లక్ష్యాలను ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యతా భవన నిర్మాణాల పూర్తి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని, మండలాల వారీగా అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి కషి చేయాలన్నారు. జగనన్న లేఅవుట్లలో అప్రోచ్, అంతర్గత రహదారుల నిర్మాణాలతో పాటు మెరక పనులు, విద్యుత్, నీటి వసతి కల్పించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మనబడి నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. కేసరపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన మట్టి పరీక్షల కోసం కాలువలకు సాగునీరు వదలడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు కలెక్టర్ దష్టికి తీసుకురాగా, ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఉంది కాబట్టి రెండు మూడు రోజులపాటు సంబంధించిన కాలువకు నీటిని నిలుపుదల చేసి మట్టి నమూనాలను తీసుకోవాలని సూచించారు. ఆ ప్రాంతంలోని జగనన్న లేఅవుట్లలో ఇళ్లు నిర్మించుకోవడానికి నిర్మించబోయే ఈ వంతెన ఎంతో కీలకమని బ్రిడ్జి నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ కె. విజయ కుమారి, విద్య మరియు మౌలిక సదుపాయాల అభివద్ధి సంస్థ ఈఈ ఎల్.ఆనందరావు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సమగ్ర శిక్షా ఏపీసీ ఇన్చార్జి ఏ.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ్ బాబును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

వంటపాత్రలకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రవాస భారతీయులు గొర్రెపాటి రంగనాథ్ బాబును బుధవారం ఆయన స్వగహంలో ఘంటసాలలోని మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల తానా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు ఉత్తమ సమాజ సేవకుని అవార్డును గొర్రెపాటి రంగనాథ్ బాబుకు ప్రకటించటం పట్ల అభినందనలు తెలుపుతూ దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హై స్కూల్ లో రాగి జావ చేయటానికి వంట పాత్ర అవసరం అని కుంకింగ్ ఏజెన్సీ నిర్వాహకులు రంగనాథ్ బాబుకు వివరించగా, రూ.5 వేల నగదును ఈ సందర్భంగా ఆయన అందజేశారు. గతంలో కూడా వంట పాత్రల కొనుగోలుకు రూ.10 వేలు ఆయన అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, గొర్రెపాటి చంద్రశేఖర్, హెచ్ఎం శ్రీరంగవల్లి, ఉపాధ్యాయులు జొన్నలగడ్డ రామారావు, పోతన లక్ష్మేశ్వరరావు యార్లగడ్డ వసుందరి దేవి, లక్ష్మీ నాగఫణి, సౌదే మణి, కుంకింగ్ ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

'అమ్మఒడి'తో విద్యార్థులకు మేలు : ఎంఎల్ఎ

అమ్మఒడి చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో పేద పిల్లలు కూడా ధనవంతుల పిల్లలతో సమానంగా విద్యను అభ్యసిం చాలనేదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంకల్పమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. బుధవారం అవనిగడ్డలోని ఎన్జీ హెూమ్ లో నాలుగో విడత జగనన్న అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 2642 మంది విద్యార్థులకు 3.96 కోట్లు నిధులు నాలుగు విడతలుగా తల్లుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 16 కోట్ల రూపాయలు అమ్మఒడి కింద తల్లుల ఖాతాలో వేయడం జరిగిందని చెప్పారు. ప్రపంచంలో ఇంగ్లీష్ భాషను అభ్యసించిన వారు ఉద్యోగాలు ఇతర అవకాశాలలో ముందుకు సాగుతున్నారని, పేద పిల్లలు కూడా ఇంగ్లీష్ చదువులు చదవాలని తద్వారా ప్రపంచవ్యాప్తంగా పోటీలలో నిలబడాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నట్లు చెప్పారు. అందుకోసమే ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందని, కానీ దీనిని అడ్డుపెట్టుకొని తెలుగు భాషకు అన్యాయం జరుగుతున్నట్లు బాధపడుతున్నారని, వారి పిల్లలను మనవాళ్ళు మనవరాళ్లను మాత్రం ఇంగ్లీషు చదువులు చదివిస్తున్నారన్నారు. పేదవారు చదువుకు ఆటంకం కలగకుండా అమ్మఒడి విద్యా జీవన వసతి దీవెన లాంటి కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు విదేశీ చదువులకు సైతం ప్రోత్సహిస్తున్నారని ఇందుకోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. ఇంత చేస్తున్న ముఖ్యమంత్రిని రాక్షస పాలన అంటూ ప్రతిపక్షాలు విమర్శించడం విచారకరమన్నారు. పేదల బతుకులు బాగు చేయడం కోసం నిరుద్యోగులకు ఒకసారిగా 1,34000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం రాక్షస పాలన అవుతుందా అని ప్రశ్నించారు. కులాలను రెచ్చగొట్టి కాపు కులాన్ని రెచ్చగొట్టి ఓట్లు వేయించుకోవడం కోసం పవన్ కళ్యాణ్ ను ఉపయోగించుకుంటున్నారని అది ప్రజలు విశ్వసించాలని ప్రజలే జగన్ బలం అని తిరిగి ప్రజలే ఆయన్ని ముఖ్యమంత్రిని చేసుకుంటారని రమేష్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రూ 3.96 కోట్ల అమ్మ ఓ డి చెక్కును తల్లులకు విద్యార్థులకు అందజేశారు. ఎంఈఓ ఎన్ శివశంకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గో రుముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లి శ్రీనివాసరావు, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు అవనిగడ్డ స్వర్ణకుమారి, తోట గణేష్, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య పాల్గొన్నారు

వైసిపి హయాంలో మైనార్టీలపై పెరిగిన దాడులు

- శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ అన్నారు.బుధవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మంటపం లో మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మైనార్టీ ల ఆత్మీయ సదస్సుకు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి హత్యలు, అత్యా చారాలతో అట్టుడికిపో తోంద న్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో 70 దాడులు జరిగాయని అవేదన వ్యక్తం చేశారు. 40ఏళ్లగా చంద్రబాబు మైనార్టీలకు అండగా ఉంటూ వచ్చారని ఇప్పుడు మైనార్టీలంత ఏకథాటి పైకి వచ్చి చంద్రబాబుకి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న ఈ మైనార్టీల ఆత్మీయ సదస్సు రాష్ట్రంలోని మైనార్టీలకు రోల్‌మోడల్‌గా నిలుస్తుందని షరీఫ్ తెలిపారు. మాజీ మంత్రి , పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మైనారిటి ఓట్లతో గద్దెనెక్కిన జగన్ మోహన్ రెడ్డి ఆ మైనారిటీలనే కక్ష సాధిస్తూ, హత్యలు చేస్తూ, ఆస్తులని ధ్వాంశం చేస్తున్న ఈ జగన్ మోహన్ రెడ్డికి మైనారిటీల సత్తా ఏంటో చూపించే సమయం ఆసన్న మైందని పిలుపు నిచ్చారు. విభజన చట్టంలోని అంశాలను అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని, అయితే వైసీపీ నాయకులు మోదీకి వత్తాసు పలుకుతూ చంద్రబాబు ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మైనార్టీ ఓట్లపై గద్దెనెక్కి ఎన్నికలు అయ్యాక వాళ్లపైనే శివతాండవం చేస్తున్న జగన్‌కు రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని ముస్తాక్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ నాగుల్‌మీరా, జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజా, ప్రధాన కార్యదర్శి షైక్ బాజీ, రాష్ట్ర దూదేకుల సాధికార కన్వీనర్ సుభాన్ , కదిరి మాజీ ఏమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, రావి వెంకటేశ్వ రావు , పెడన ఇంచార్జి కాగిత కష్ణ ప్రసాద్, పామర్రు ఇంచార్జి వర్ల కుమార్ రాజా, రాష్ట్ర సూర్య బలిజ సాధికార కన్వినర్ రాళ్ల కొట్టు రాము పాల్గొన్నారు.

తోట వెంకయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రామ పెద్దలు యువకులు

ఘనంగా 'తోట' పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ తోట వెంకయ్య 61వ జన్మదిన వేడుకలు బుధవారం గన్నవరంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. యువకులు ఏర్పాటుచేసిన కేకును వెంకయ్య కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభిమానుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని జీవితంలో ఇది ఎప్పటికీ మరపురాని గుర్తుగా ఉండిపోతుందని చెప్పారు. జన్మదిన వేడుకలు అంటే ఆడంబరంగా హెూటళ్లలో జరుపుకోవడం కాదని, అభిమానుల సమక్షంలో ఆప్యాయత, అనురాగాల మధ్యన సాదాగా జరుపుకోవటం ఎంతో కిక్ ఇస్తుందని పేర్కొన్నారు. ఆ తర్వాత అందరూ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దినేని వెంకటేశ్వరరావు, జాస్తి శేషగిరిరావు, డి. శ్రీనివాసరావు, రామారావు, యువకులు బి. రాంబాబు, నాగేంద్ర, వెంగళ నాని, రామినేని రవిబాబు, రాంబాబు, శివాజీ, గంగాధర్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు. తోట కార్యాలయంలో ఎంపీపీ అనగాని రవి, మాజీ మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ అధ్యక్షులు రంగబాబు తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈ నెల నాలుగో తేదీన మచిలీపట్నంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం మీద చెప్పులు విసిరిన వారిని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అవనిగడ్డలో నేరేళ్లపాలెం బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ జగజీవన్ రామ్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాయకుల విగ్రహాలలను, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు విరగకొడుతున్నా తీసివేస్తున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఈనాడు గ్రామస్థాయి నాయకుడు విగ్రహాలకు రక్షణ కల్పించుకుంటున్నారని అలాంటిది దేశానికి రాజ్యాంగం రాసిచ్చిన అంబేద్కర్ విగ్రహం పై చెప్పులు విసిరితే పోలీసులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అందువల్ల దుండగులను కఠినంగా శిక్షించి వారి మీద దేశద్రోహం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, బడే సుబ్బారావు, నలకుర్తి వెంకటరావు నలుపుర్తి, రత్నారావు, పైడిపాముల బాబురావు, తండు గంగాధర్ పాల్గొన్నారు

నిరసన తెలియజేస్తున్న నాయకులు

దుర్గమ్మకు సారే సమర్పించిన ఆర్య వైశ్య సంఘం నేతలు

దుర్గమ్మకు సారే సమర్పిస్తున్న ఎంఎల్ఎ వెలంపల్లి, ఆర్యవైశ్య సంఘం నేతలు

ప్రజాశక్తి - వన్ టౌన్ : విజయవాడ అర్బన్ ఆర్య వైశ్య సంఘం, మహిళ సంఘం అధ్వర్యంలో బుధవారం దుర్గమ్మకు ఆషాఢ సారేను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పల్లపోతు మురళీ కష్ణ (కొండపల్లి బుజ్జి), మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహాదేవు రామారావు వర్ధంతి సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - వన్ టౌన్ : 53వ డివిజన్ కోమల విలాస్ సెంటర్‌లో మహాదేవు రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు, 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు, హరిప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. రామారావు 16వ వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని మహాదేవు రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పేదలకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వెలంపల్లి ప్రారంభించారు. విద్యార్థులకు నోటుపుస్తకాలు, పేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, యణ మదల పూర్ణ, పోతిన బేసు, బంక హనుమం తరావు, పదాల సింహాచలం, పైల పాపా రావు, పోతిన శ్రీను, గురుమ హంతు మహే ష్ తదితరులు పాల్గొ న్నారు.

మొదటి పేజీ తరువాయి

ఖరీఫ్‌కు ఊతం

చేస్తున్నారు.

వెద వరికి జీవం

వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయాలు తగ్గిపోవడంతో ఇటీవల కాలంలో సాగు ఖర్చులు తగ్గించుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. సాగు విధానాల్లో మార్పులు చేస్తున్నారు. దీనిలో భాగంగానే వరి సాగులోనూ మార్పులు వచ్చాయి. గతేడాది ఖరీఫ్ సీజన్లో 85 వేల ఎకరాల్లో వెద పద్ధతిన వరిని రైతులు సాగుచేశారు. ప్రస్తుత సీజన్లోనూ ఇప్పటి వరకు 47,500 ఎకరాల్లో వెద పద్ధతిలోనే వరిసాగు చేపట్టారు. జూన్ మూడోవారంలోనే పలు ప్రాంతాల్లో వరిసాగును వెద పద్ధతిలో చేపట్టారు. జూన్ చివరి వారంలో కురిసిన వర్షాలకు వెద జల్లిన వరి విత్తనాలు మొలకొచ్చాయి. ఆ తర్వాత వాతావరణంలో వేడి మొదలైంది. పూర్తి సామర్థ్యంతో కాల్వలకు నీరు రాకపోవడంతో వెద పద్ధతిలో సాగవుతున్న వరికి నీటి తడులు అందించడం కష్టంగా మారింది. పలు గ్రామాల్లో వెద వరి ఎండ వేడికి దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. అయితే ప్రస్తుతం కురిసిన వర్షాలు వెద వరికి జీవం పోశాయి.

గ్రామీణాభివృద్ధి సంస్థ పథకాలు అద్భుతం

ఆఫ్ మైక్రో ఫుడ్ ఎంటర్‌ప్రైజెస్ (పియంఎఫ్‌యంఇ) పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేసుకుంటున్నారన్నారు. వీరికి ఆర్థిక సహకారం అందించి సమాజంలో ఉన్నత స్థాయిని కల్పించేలా వ్యాపార రంగాలలో అవకాశాలను కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా కారం, పిండి మిషన్లు, చాపాతి తయారీ మిషన్లు, ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లు, ఉద్యాన పంటలకు అవసరమైన డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక యంత్రపరికరాలకు సంబంధించిన వ్యాపారాలపై స్వయం సహాయక సంఘాల మహిళలు దృష్టి పెడుతున్నారన్నారు. యంత్ర పరికరాల కొనుగోలుకు అవసరమైన పెట్టుబడికి ప్రభుత్వం నుండి అందించే సబ్సిడీకితోడు బ్యాంకర్లు అవసరమైన రుణాలను మంజూరు చేసి మహిళలను పారిశ్రామిక రంగంవైపు ప్రోత్సహిస్తున్నామన్నారు. మండలానికి 50 యూనిట్ల లక్ష్యాన్ని నిర్ధేశించుకుని జిల్లాలోని 16 మండలాలలో ఈ పథకాలను అమలు చేస్తున్నామని ప్రాజెక్ట డైరెక్టర్ కె. శ్రీనివాస్ మిషన్ శక్తి ఫౌండేషన్ అస్సాం టీమ్ సభ్యులకు వివరించారు. అనంతరం మిషన్ శక్తి పౌండేషన్ అస్సాం టీమ్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నంలలో స్వయం సహాయక సంఘాల చేయూత మహిళా మార్ట్, గన్నీ బ్యాగ్స్, పౌల్ట్రీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పేపర్ ప్లేట్స్ మేకింగ్, పికిల్ మేకింగ్ యూనిట్లను పరిశీలించామని, తమ రాష్ట్రంలోనూ ఈ తరహా యూనిట్ల ఏర్పాటుకు సిఫార్సు చేస్తామన్నారు.

పాత జిజిహెచ్ సూపరింటెంటెండ్‌ను సస్పెండ్ చేయాలి : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మహిళ మతికి కారణమైన పాత ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేష్‌ను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేసి ఈ సంఘటనపై విచారణ జరిపించాలని తెలుగుదేశం నాయకులు, మాజీ కార్పొరేటర్ కొట్టేటి హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ప్రసవానికి వచ్చిన మహిళ మతి చెందిందని విమర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పుష్ప హెూటల్ సెంటర్లో ఒక ప్రైవేటు హాస్పిటల్ నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం వద్ద లక్షల్లో జీతం తీసుకుంటూ తన ఆసుపత్రి కోసం ఆయన పనిచేస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేని రీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ప్రముఖ చిత్రకారుడు జగన్మోహనరావుకు అవార్డు

ప్రజాశక్తి - భవానీపురం : సామాజిక సేవా దక్పథంతో గిరిజనుల జీవితాలపై అనేక చిత్రాలను చిత్రీకరిస్తున్న విజయవాడ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావుకు తాజాగా ప్రతిష్టాత్మక నోబుల్ అవార్డు లభించింది. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఇండియా, నీతి అయోగ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిత్రకళ పోటీల్లో ఆయనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.

వేలం ప్రకటన
మహారాజశ్రీ మైలవరం జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 36/14 ఇన్ ఓ.యస్. నెం. 35/2014

బిట్వీన్ :
బింగి వెంకటేశ్వరరావు మరియు ముగ్గురు .... డిహెచ్‌ఆర్స్
మరియు
దాసరి కోటయ్యస్వామి .... జెడిఆర్

కృష్ణాజిల్లా ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా మైలవరం మండలం, చంద్రాల గ్రామం ఆర్.యస్.నెం. 32/5 రు. దాఖలగా గల 0-26 సెంట్లు నివేశన స్థలము ఆస్తి జె.డి.ఆర్. యొక్క సర్వ సంపూర్ణ స్వాధీన అనుభవ హక్కులతో గల ఈ ఇ.పి. డిక్రీ బాకీ క్రింద చార్జి కాబడి వేలం కావలసియున్న స్థిరాస్తి నివేశన స్థలమునకు హద్దులు : తూర్పు : రాయల రామయ్య మరియు తిరుపతిరావు గారి స్థలము, దక్షిణం : టి.గన్నవరం రోడ్డు, పడమర : కంభంపాటి విజయలక్ష్మి మరియు అంబటి నాగిరెడ్డి గారి స్థలం, ఉత్తరం : పజ్జూరి స్వామి మరియు కాటూరు సుబ్బారావు గారి స్థలము పైన పేర్కొన్న ఆస్తిని పై తెలిపిన శ్రీ కోర్టువారు ది. 10-07-2023 వ తేదీ ఉదయం 10-30 గం.లకు బహిరంగ వేలము వేయుదురు. కావలసిన వారు పాడుకొనవచ్చును.
డిహెచ్ఆర్ విలువ : రూ. 59,710/-
అమీనాల విలువ : రూ.6,00,000/-

ఇట్లు
మైలవరం. **పి.వి.సాంబశివరావు,**
ది.05-07-2023 **డిహెచ్ఆర్ తరపు న్యాయవాది.**

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి కోర్టు
AS 9/2020

Between:- ముక్కవల్లి వెంకటేశ్వరరావు వగైరాలు ... అప్పిల్లెంట్స్
మరియు
ముక్కవల్లి శివరామ ప్రసాద్ వగైరాలు ..... రెస్పాండెంట్స్

To,1st Respondent
ముక్కవల్లి శివరామ ప్రసాద్, తండ్రి శ్రీరాములు, R/o, D. No. C. G. F. 1-6-166, అంకిత అపార్టుమెంటు, రంగా బొమ్మ దగ్గర, రామవరప్పాడు, విజయవాడ.

పై నెంబర్ దావాలో ప్రతివాదైనా మీకు పైకోర్టు నుండి ఎన్ని పర్యా యములు నోటీసులు పంపినను, తీసుకొనక కాలయాపన చేయు చున్నందున, మీకు నోటీసు నిమిత్తము ది.10-7-2023వ తేదీన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం. 10:30 ని. లకు మీరు స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరయ్యి మీ వాదనలు వినిపించుకోవలసి ఉన్నది. లేనిచో మీ పరోక్షమందు దావా తీర్మానించగలరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 10.7.2023. ఇట్లు
నందిగామ **పి.రామచంద్రారెడ్డి,**
ది. 5.7.2023. **న్యాయవాది, నందిగామ.**

పురపాలక సంఘ కార్యాలయం, గుడివాడ

ఆర్.ఓ.సి. నెం. **2817/2020/ఎ1** తేది : **05-07-2023**

బహిరంగ వేలం నోటీసు

గుడివాడ పురపాలక సంఘమునకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లలో గల 11 షాపు రూములకు ది. 19-06-2023వ తేదీన నిర్వహించవలసిన బహిరంగ వేలం అనివార్య కారణముల వలన వాయిదా వేయుట వలన, సదరు 11 షాపు రూములకు ది.13-07-2023వ తేదీన ఉదయం 11-00 గం.ల నుండి గుడివాడ పురపాలక సంఘం కార్యాలయం నందు కమీషనరు గారిచేగాని, వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. వేలం షరతులు మరియు ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో రెవెన్యూ విభాగం నందు సంప్రదించగలరు.

సం/- వి.మురళీకృష్ణ, కమీషనరు,
గుడివాడ పురపాలక సంఘం

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి/జ్యాడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, మచిలీపట్నం
O.S.No.288/2021

మొవ్వ వేంకట వర ప్రసాద్ - వాది
మరియు
కుదరవల్లి వేంకట నరసయ్య - ప్రతివాది

ప్రతివాది
కుదరవల్లి వేంకట నరసయ్య
తండ్రి శ్రీరామ్మూర్తి, హిందువు, 59 సంగులు
రియల్ ఎస్టేట్ / బిల్డర్, ఇంటి నెం. 40-25-17/11, నేతాజీ స్ట్రీట్, పటమటలంక, విజయవాడ

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు సమన్లు పేపరు ప్రకటన ద్వారా అమలు పరచుటకు పై నెంబరు దావా **ది. 21-07-2023**వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన **ఉదయం గం. 10.30 నిIIలకు** పై కోర్టులో ప్రతివాది స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరుకాని యెడల పై నెంబరు దావా ప్రతివాది పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొల్లిపర నాగేశ్వర ప్రసాద్
న్యాయవాది
ఇంటి నెం. 20/144, ఎస్.ఎస్.టవర్స్,
కొబ్బరితోట, మచిలీపట్నం
సెల్ నెం. 9652330789
మచిలీపట్నం
04-07-2023

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి/జ్యాడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, మచిలీపట్నం
O.S.No.328/2021

వడ్లమూడి వేణు - వాది
మరియు
కుదరవల్లి వేంకట నరసయ్య - ప్రతివాది

ప్రతివాది
కుదరవల్లి వెంకట నరసయ్య
తండ్రి శ్రీరామ్మూర్తి, హిందువు, 59 సంగులు
రియల్ ఎస్టేట్ / బిల్డర్, ఇంటి నెం. 40-25-17/11, నేతాజీ స్ట్రీట్, పటమటలంక, విజయవాడ

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు సమన్లు పేపరు ప్రకటన ద్వారా అమలు పరచుటకు పై నెంబరు దావా **ది. 21-07-2023**వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన **ఉదయం గం. 10.30 నిIIలకు** పై కోర్టులో ప్రతివాది స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరుకాని యెడల పై నెంబరు దావా ప్రతివాది పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొల్లిపర నాగేశ్వర ప్రసాద్
న్యాయవాది
ఇంటి నెం. 20/144, ఎస్.ఎస్.టవర్స్,
కొబ్బరితోట, మచిలీపట్నం
సెల్ నెం. 9652330789
మచిలీపట్నం
04-07-2023

NOTICE
IN THE COURT OF THE HON□BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE AT BHADRADRI KOTHAGUDEM
D.O.P. NO. 23/2022

Between :
Jala Ravi Kumar .... Petitioner
and
Jala Priyadarshini ... Respondent
To,
Jala Priyadarshini W/o J.Ravi kumar, aged 35 years, D.No. Chilaparapu Kanthaiah, House hold, R/o C/o Dondapati Salmanraju, D/No.17-19/1-22, Peter Street, Pejjonipeta, Gandhinagar, Vijayawada Urban, Krishna District, A.P. Now NTR Dist, A.P. .... (Respondent)

Where as the petitioner filed the above DOP against the respondent i.e. you for dissoltion of marriage. Now, the DOP is posted to 08-08-2023 for the appearance of respondent.

You are hereby directed to you to appear before the Hon□ble court on 08-08-2023 at 10-30 am either by yourself of through your counsel, failing which the matter will be decided exparte.

//By order of the court //
Kothagudem,
Dt. 4-7-2023
Medarametla Srinivasa Rao,
Advocate,
Manuguru,
Bhadradri-Kothagudem Dist.

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 161/2014

బిట్వీన్ :
మాదాసు విజయలక్ష్మి .... వాది
మరియు
1. మాదాసు పుష్పావతి వగైరాలు ... ప్రతివాదులు

ప్రతివాది నెం.13 : మాదాసు బాలశాయమ్మ @ సాయి భర్త లేటు శివాజీగణేష్, హిందువు, వయస్సు 60 సంగులు నివాసం : నియర్ మిల్క్‌ఫ్యాక్టరీ, విజయవాడ, కృష్ణాజిల్లా.

ప్రతివాది నెం.15 : మాదాసు దుర్గాప్రసాద్ తండ్రి లేటు శివాజీ గణేష్, హిందువు, వయస్సు 36 సంగులు నివాసం : నియర్ మిల్క్ ఫ్యాక్టరీ, విజయవాడ, కృష్ణాజిల్లా.

పై నెంబర్ దావాలో ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేసి యున్నారు. కావున పై నెంబరు దావాలో మీ ఇరువురు హాజరు నిమిత్తం ది. 18-7-2023కి వాయిదా వేసినారు. కాబట్టి వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షంగా విచారణ జరిపి తీర్మానించ బడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా: 18-7-2023
రావూరి రవికుమార్,
గుడివాడ **న్యాయవాది, గుడివాడ.**
ది.5-7-2023 సెల్ : **9985117543.**

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 310/2017 in O.S. No. 84/2017

Between:
Petitioner/ Plaintiff:
Mudundi Vamsi Krishnam Raju
Respondents/ Defendants:
Malladi Edukondalu & Others
5th Respondent Address:
Tirumani Lakshmi, W/o. Lakshmi Narayana, aged about 38 years, House wife and Properties, R/o. C/o. Tirumani Arjuna Rao, Kottavuru, Sorampudi Panchayat, Bantumilli Mandal, Krishna District.

పై నెంబరు పిటిషన్ గ్రంథములో పిటిషనర్ గారు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసులు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు 5వ రెస్పాండెంటు అయిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకోకుండా Avoid చేయుచున్నారు. కాబట్టి శ్రీ కోర్టు వారు Substitution Service by way of Paper Publication ద్వారా నోటీసులు అమలు పరచుటకు **ది. 19-7-2023 సంIIనకు వాయిదా వేసి ఉండినారు. కావున వాయిదా తేది ఉదయం 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని లేక అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియపరచుకోవలెను. లేని యెడల పై నెంబరు పిటిషను గ్రంథమును మీ పరోక్షము నందు తీర్మానించబడును.

స్థలము: భీమవరం **మద్రి సాంబశివ**

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 84/2017

Between:
Plaintiff:
Mudundi Vamsi Krishnam Raju
Defendants:
Malladi Edukondalu & Others
5th Defendant Address:
Tirumani Lakshmi, W/o. Lakshmi Narayana, aged about 38 years, House wife and Properties, R/o. C/o. Tirumani Arjuna Rao, Kottavuru, Sorampudi Panchayat, Bantumilli Mandal, Krishna District.

పై నెంబరు దావా గ్రంథములో వాది గారు 5వ ప్రతివాది అయిన మీకు సమన్లు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు 5వ ప్రతివాది అయిన మీరు ఉద్దేశ్యపూర్వకంగా సమన్లు తీసుకోకుండా Avoid చేయుచున్నారు. కాబట్టి శ్రీ కోర్టు వారు Substitution Service by way of Paper Publication ద్వారా సమన్లు అమలు పరచుటకు **ది. 19-7-2023 సంIIనకు వాయిదా వేసి ఉండినారు. కావున వాయిదా తేది ఉదయం 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని లేక అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియపరచుకోవలెను. లేనియెడల పై నెంబరు దావా గ్రంథమును మీ పరోక్షమునందు తీర్మానించబడును.

స్థలము: భీమవరం **మద్రి సాంబశివ**
తేది:04-7-23 వాది తరపు అడ్వకేట్

విజయ పాల డైరీ కొనసాగించాలని నిరసన

కృష్ణా మిల్క్ యూనియన్ దగ్గర నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో పాడి రైతులకు అండగా ఉన్న విజయ పాల డైరీ ని కాపాడాలని టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం అవనిగడ్డ ఆరో వార్డు వద్ద ఉన్న కృష్ణా మిల్క్ యూనియన్ కార్యాలయం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విజయ పాల డైరీలు గత 50 సంవత్సరాలుగా పాలు సప్లై చేస్తున్నాయని, వివిధ రకాల పాల పదార్థాలు నాణ్యతగా అందించి 1,30,000 మంది దీనిమీద జీవనం సాగించుకుంటున్నారన్నారు. అలాంటి విజయ పాల డైరీ తీసివేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లాలో అమూల్ పాల డైరీ కి శంకుస్థాపన చేయటం, ఇది కక్ష సాధింపు చర్య అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఉన్న కంపెనీలు అన్ని ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నా చూస్తూ ఊరుకున్న చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. నాలుగు సంవత్సరాల నుండి కట్టినవి కూల్చడం కొత్త ప్రాజెక్టు కూడా తీసుకురాని ముఖ్యమంత్రి, ఆంధ్ర రాష్ట్రంలో విజయ పాల డైరీ తీసివేసి అమూల్ పాల డైరీ వారికి గుజరాత్ ప్రభుత్వం వారికి అప్పగించడానికి తెలుగుదేశం పార్టీ తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వెంటనే విజయ పాల డైరీలను కాపాడే చర్యలు చేపట్టాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి రామ్మోహన్రావు, మాచవరపు ఆదినారాయణ, లుక్క వెంకట పిచ్చయ్య, నలుకుర్తి వెంకటరావు, చెన్ను బాబురావు, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : జులై 6 ప్రపంచ జూనోస్ డే సందర్భంగా గురువారం ఉయ్యూరు పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ యం. రామశేఖర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కుక్కలు వంటి జంతువుల ద్వారా మనుషులకు వ్యాధులు శోకకుండా ఈ ఇంజక్షన్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉచితంగా అందించే ఈ సేవలను కుక్కలను సంరక్షించుకునే ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని డాక్టర్ రామశేఖర్ కోరారు. అలాగే మున్సిపల్ వారి సహకారం తో తీసుకువచ్చిన వీధి కుక్కలకు కూడా వ్యాక్సిన్ వేస్తామన్నారు.

కౌలు రైతు కార్డులు అప్రూవల్ చేయించుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : కౌలు రైతులు గుర్తింపు కార్డులు రైతు భరోసా కేంద్రంలో అప్రూవల్ చేసుకుంటేనే రైతు భరోసా పడుతుందని, కౌలు రైతులందరూ రెండు రోజుల్లో చేయించుకోవాలని పమిడిముక్కల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని లంకపల్లి, ఐనాపూర్, మంటాడ, తాడంకి తదితర గ్రామాల్లోని కౌలు రైతులు రైతు భరోసా కేంద్రంలో యాప్‌లో అప్రూవల్ చేసుకోవాలని ఆయన అన్నారు. అలాగే కౌలు రైతులు రైతు భరోసా కేంద్రం ద్వారా సబ్సిడీ విత్తనాలను, ఎరువులను పురుగు మందులు తీసుకోవాలని తెలిపారు.

మాట్లాడుతున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జ్యోతిబసు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జ్యోతిబసు

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్మికుల సమావేశం తాడిగడప కార్మిక నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో యనమల సరళ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జ్యోతి బోసు హాజరై కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులు ఐక్యంగా పోరాడి అనేక సమస్యలు గతంలో పరిష్కారం చేసుకున్నామని అన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో వైసిపి ప్రభుత్వం రాగానే మున్సిపల్ కార్మికులు అందర్నీ పర్మినెంట్ చేస్తామని అన్నారని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత పెండింగ్లో ఉన్న హెల్త్ అలవెన్స్ 6000 రూపాయలు కార్మికులకు ఐదు నెలలు అమౌంట్ అకౌంట్ వేయడం సంతోషించాల్సిన విషయమని అన్నారు. మిగతా సమస్యలు కూడా తొందరగా పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె చేయడానికి కూడా కార్మికుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం సిఐటియు ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్వలి, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షులు మధిర ఏడుకొండలు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కోశాధికారి సప్పవరపు రత్నకరుణ కార్మికులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుజ్జులు, పద్మ, పాములు, సురేష్, దుర్గారావు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మురుగునీటిలో అంగన్‌వాడీ కేంద్రం

- చిన్నారులు, బాలింతల ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులు, గర్భిణులకు విద్య, పౌష్టికాహారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీలు పలుచోట్ల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మండలంలోని కవుతరం గ్రామంలోని సీతపేట అంగన్వాడి కేంద్రం మురుగు నీరులో కొట్టుమిట్టాడుతోంది. అంగన్వాడి కేంద్రంఎదుట మురికి నీళ్లు ఉండడంతో గర్భిణు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరారు.

లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న ఆదిత్య

ప్రజాశక్తి-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పెదపారుపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు, వెంట్రప్రగడ గ్రామస్తులు కూచిపూడి నాగ ఆదిత్య పాల్గొని సుమారు 6 కిలోమీటర్ల పైబడి లోకేష్ తోపాటు నడిచారు. ఈ సందర్భంగా కష్ణ జిల్లాలో యువకులు పడుతున్న ఇబ్బందులను ఆయన దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన లోకేష్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి యువత ముందుకు రావాలని సూచించారని ఆదిత్య తెలిపారు.

ఉద్యోగాల్లో క్రీడా కోటా రద్దు తగదు

ప్రజాశక్తి-గన్నవరం : ఉద్యోగాల భర్తీ లో ఇప్పటి వరకు అమలు చేస్తున్న క్రీడల కోటాను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని భావించడంపట్ల ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షులు ధనియాల నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు కల్పించడం అనవాయితీ గా వస్తుందన్నారు. దానివలన ఎంతో మంది క్రీడా కారులు రెవెన్యూ, పోలీస్, రైల్వే, పోర్ట్ సర్వీసెస్ తదితర శాఖలలో అధికారులుగా ఉద్యోగులుగా పనిచేస్తున్నారని నాగరాజు తెలిపారు. ఇప్పుడున్న క్రీడా విధానాన్ని మార్పులు చేసి కొత్తగా 2023-2028 విధానాన్ని ప్రకటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేయడం ఆందోళనకు గురిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడలలో జాతి కీర్తిని ఇనుమడింపజేస్తున్న క్రీడా కారుల భవిష్యత్ అయిన ,క్రీడల కోటా ఉద్యోగాలభర్తీ రద్దు చేయడం వలన ప్రతిభా వంతులైన క్రీడాకారుల సామర్థ్యం వెలుగులోకి రాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోటా ఉద్యోగాల భర్తీ రద్దు చేసే ఆలోచనను ఒకసారి పునరాలోచించి క్రీడల కోటా ఉద్యోగాలభర్తీ కొనసాగించాలని, క్రీడారంగ అభివద్ధి కి సంచలనాత్మక మైన నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి క్రీడల కోటా కొనసాగించే విషయం లో క్రీడా కారులకు అనుకూలం గా స్పందించాలని నాగ రాజు కోరారు.

షరతులు లేకుండా పసుపు పంటను కొనుగోలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-ఉయ్యూరు : పసుపు పంటను వెంటనే ప్రభుత్వం ఆన్లైన్లో కాకుండా ఆఫ్లైన్లో షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు సేలం ప్రకాష్ రావు, బి రాజేష్ అన్నారు. గత 18 రోజుల నుంచి పసుపు కొనుగోలు చేసే దిక్కు లేక రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డు దగ్గర పడుగాపులు పడుతున్నారని ఆరోపించారు. బుధవారం ఉయ్యూరు లోనే మార్కెట్ యార్డ్ ముందు పసుపు పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు ధర్నాకి దిగారు. ధర్నాకి సిపిఎం పార్టీ నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. గత 18 రోజుల నుంచి రైతులు మార్కెట్ యాడ్ లో ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. సమాచారం తెలుసుకున్న మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీకష్ణ చేరుకుని రైతుల తో నాయకుల తో చర్చలు జరిపారు. అనంతరం డిఎం మురళీకష్ణ పసుపు వెంటనే కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాని విరమించారు. ఈ కార్యక్రమంలో పసుపు రైతులు ఎం రామ్మోహన్రావు, ఎం శ్రీనివాసరావు, వి రమేష్, ఎస్ నాగమల్లేశ్వరరావు, ఏ నాని కోటేశ్వరరావు, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు



ఉత్తమ రైతుగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలంలో ఉత్తమ రైతుగా కంచికచర్లకు చెందిన మండల శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు. రైతు దినోత్సవ సందర్భంగా కెడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులకు అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం బుధవారం మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు.. కంచికచర్ల మండలం లో కంచికచర్ల సొసైటీ పరిధిలో మండల శ్రీనివాసరావు ఉత్తమ రైతు గా ఎంపికయ్యారు. బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంకు తరఫున ఉత్తమ రైతుగా ఎంపికైన మండల శ్రీనివాసరావు కు, ప్రశంసా పత్రం, 10 వేల రూపాయలు నగదు బహుమతి మంత్రి జోగి రమేష్, ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, కె డిసిసి బ్యాంకు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపిఎస్ నాగిరెడ్డి చేతులు మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల పిఎసిఎస్ అధ్యక్షులు కాలవ పెదబాబు పాల్గొన్నారు.

హాస్టల్ సదుపాయం లేక విద్యార్థుల ఇబ్బందులు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు డివిజన్‌లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. దూరప్రాంతాలు, గ్రామాల నుండి వచ్చే వారు హాస్టల్ సదుపాయం లేక ప్రయివేటు కళాశాలల్లో చేరుతున్నారు. తిరువూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, కొత్తగా ప్రారంభించిన మహిళా జూనియర్ కళాశాలకు హాస్టల్ మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో బాలికలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. కళాశాల సమీపంలో వసతి గృహం ఏర్పాటు కోసం ప్రయివేటు భవనం అద్దెకు తీసుకోవాలని విద్యాశాఖ అనుమతి ఇచ్చినా తదనుగుణంగా ఏర్పాట్లు జరగలేదు. తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికల వసతి గృహం కోసం నిర్మించిన భవనాన్ని కళాశాల తరగతి గదులుగా ఉపయోగిస్తూ విద్యార్థినులకు ఇరుకు గదులున్న ప్రయివేటు భవనంలో వసతి కల్పించారు. అధికారులు స్పందించి హాస్టల్ సదుపాయం కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

నేడు జగనన్న సురక్ష క్యాంపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని పురపాలక సంఘ పరిధిలో గల 3 మరియు 11 సచివాలయ పరిధిలో నిర్వహించు జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమం మున్సిపల్ ఛైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశముల మేరకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వర తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఛైర్పర్సన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొంటారని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 22వ వార్డు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు బుధవారం మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. 22వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, త్రాగునీటి సరఫరాకు సంబంధించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, నూతన సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన విషయంలో అనేకమార్లు కౌన్సిల్ లో తెలియజేసినప్పటికీ అధికారులు స్పందించలేదని కౌన్సిలర్ నాగరాజు తెలియజేశారు. 22వ వార్డును మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, కమిషనర్ నాగమల్లేశ్వరరావు ఒకసారి పర్యటించి పరిశీలించాలని కోరారు. వార్డు సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు.

7 నుండి ఆర్కిటెక్చరల్, బిల్డింగ్ మెటీరియల్స్ ఎగ్జిబిషన్

రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా హస్తకళలు, చేతివృత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ అమరావతి రీజినల్ సెంటర్, అకార్ ఇన్ఫో మీడియా ప్రైవేట్ లిమిటెడ్ తమ మొట్టమొదటి మెగా ఈవెంట్ ఐఐఐడీ డిజైన్ కాన్ఫ్లుయెన్స్ అండ్ షోకేస్‌ను ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఆర్కిటెక్చరల్, బిల్డింగ్ మెటీరియల్స్ ఎగ్జిబిషన్ జరుగుతుందని ఐఐఐడి అమరావతి సెంటర్ ఛైర్పర్సన్, ఈవెంట్ కన్వీనర్ బాలర్క థెర్థీ తెలిపారు. నగరంలోని మేనర్ ఫుడ్ ప్లాజాలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భారతదేశంలోని లెజెండరీ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు డిజైన్, ప్యానెల్ చర్చలను నిర్వహిస్తారని చెప్పారు. ఏకకాలంలో డిజైన్ షోకేస్, స్టూడెంట్ వర్క్‌షాప్‌లను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజైన్ ఎక్స్‌పోలో 500 మంది ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐఐడి అధ్యక్షుడు జిగ్నేష్ మోదీ, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొంటారని చెప్పారు. ఈవెంట్‌కు ఐఐఎ, బిఎస్ఐ, క్రెడాయ్, నెరెడ్కో, ఇస్రా సంస్థలు మద్దతునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్కిటెక్చర్ ఉత్పత్తులు, నిర్మాణ సామగ్రి యొక్క గ్రాండ్ ఎగ్జిబిషన్ నిర్వహించబడుతోందని, సుమారు 30కి పైగా కంపెనీలు వారి ఉత్పత్తులు, సాంకేతికతలను ప్రదర్శిస్తాయని వివరించారు. ఈ ప్రదర్శనకు ప్రవేశం పూర్తిగా ఉచితమని చెప్పారు.

పొందుగలలో అభివృద్ధి పనులకు మోక్షం

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని పొందుగలలో ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని పనులకు శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ చొరవతో ఎట్టకేలకు మోక్షం కలిగింది.ఈ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ,ముస్లిం ల స్మశాన వాటికలకు వెళ్లే రహదారుల, ఎస్సీ ప్రాంతంలో అంతర్గత రహదారుల నిర్మాణాన్ని మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో ప్రారంభించారు.గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే దారిలేక అన్ని కులాల వారు అనేక అవస్థలు పడ్డారు. పొందుగలలో శ్మశాన వాటిక రహదారుల సమస్యను ఎంపీపీ ఇస్రావత ప్రసన్న రాణి గ్రామ సర్పంచ్ గుగులోతు కోటమ్మలు ఎమ్మెల్యే వసంత దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి రోడ్ల అభివృద్ధికి జిల్లా అధికారులతో మాట్లాడి అనుమతులను మంజూరు చేయించారు.దాంతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించినట్లైంది.బుధవారం గ్రామంలోని ముస్లింల స్మశాన వాటిక,అనంతవరంలోని అన్ని కులస్తుల శ్మశానవాటికలో జేసీబీతో ముళ్లపొదలను, పిచ్చిమొక్కలను తొలగించి రహదారుల నిర్మాణ పనులు చేపట్టారు.ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న రోడ్ల సమస్యలు పరిష్కారం లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీఓ బి.లక్ష్మీకుమారి, వైసీపీ నాయకులు కోడె శ్రీనివాసరావు, స్వామి, రాంబాబు తదితరులు రహదారుల నిర్మాణ పనులను పరిశీలించారు.

పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

చర్మ కేన్సర్ చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: చర్మ కేన్సర్ బారిన పడిన 90 ఏళ్ల మహిళకు విజయవంతంగా చికిత్స నిర్వహించినట్లు అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (ఏఓఐ) రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ ఎస్.మణికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 90 సంవత్సరాల మహిళ ముఖం యొక్క ఎడమవైపున, చెవికి ఎదురుగా అల్సర్ పుండుతో బాధపడుతుండన్నారు. ఆమెకు విపరీతమైన నొప్పి ఎదుర్కోవంతో పాటుగా అల్సర్ వల్ల గాయం నుండి నొప్పి, దుర్వాసనతో కూడిన రసి కారడంతో ఇబ్బంది పడుతూ తమ వద్దకు వచ్చినట్లు తెలిపారు. అన్ని వైద్య పరీక్షలను నిర్వహించి అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్‌లో చికిత్సను అందించినట్లు తెలిపారు. కణితికి చికిత్స చేయడానికి కేన్సర్ ఉన్న ప్రాంతానికి రేడియేషన్ థెరపీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ చికిత్స రెండు వారాల పాటు కొనసాగిందని, ఈ కోర్సు కాలంలో రోగి ప్రతిరోజూ ఇంటికి తిరిగి వెళ్లేవారన్నారు. చికిత్స పూర్తయిన నాలుగు వారాల తరువాత పుండు తగ్గిపోయిందన్నారు. ఆ తరువాత పరీక్షలో కణితికి సంబంధించిన లక్షణాలు లేవని తెలిపారు.

కియా సెల్టోస్ కారు విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన సెల్టోస్ మోడల్‌ను కియా ఆవిష్కరించినట్లు కియా షోరూమ్ ప్రతినిధి రాకేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సెల్టోస్ సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. అద్భుతమైన టెక్నాలజీతో కొత్త ఇంటీరియర్స్‌తో ఈకారును రూపొందించారన్నారు. కొత్త సెల్టోస్‌లో 32 భద్రతా ఫీచర్స్‌ను కలిగిఉందన్నారు. సమర్థవంతమైన స్మార్ట్ స్ట్రీమ్ జీ1.5 టీజీడీఐ పెట్రోల్ ఇంజన్ ద్వారా డ్రైవింగ్‌లో గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు. అలాగే కియా ఇపుడు ప్రతి ఒక్కరి ఆలోచనలను అనుసరించి వినియోగదారుల కోసమే సరికొత్త మోడల్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. అన్ని డీలర్ల వద్ద నూతన సెల్టోస్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

విద్యుత్ ఉపకరణాలు దగ్ధం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ శివారులోని షేర్ మహ్మద్ పేట క్రాస్ రోడ్డు వద్దనివాసం ఉండే లారీ డ్రైవర్ నాగయ్య ఇంటిపై సోమవారం రాత్రి విద్యుత్తు సర్వీస్ వైర్లు పడటంతో ఇంట్లోని విద్యుత్తు ఉపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. నాగయ్య భార్య, పిల్లలు, అత్త అంతా ఊరెళ్లడం ఘటన సమయంలో అతను బయటకు వెళ్లడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. సుమారు రూ.70 వేలు ఆస్తి నష్టం జరగడంతో తనకు నష్టపరిహారం ఇప్పించగలరని నాగయ్య అధికారులను కోరారు.

టిడిపితోనే 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బలుసుపాడు గ్రామంలో స్థానిక తె.దే.పా నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చే పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పసల నరసింహారావు, అమ్మనబోయిన రాణి, వల్లెపు శ్రీను, లక్క అర్జున్, అమ్మనబోయిన ప్రభాకర్, దూబన కోటి, రాయల పద్మ, మల్లెల పిచ్చమ్మ, బండ్ల



టిడిపి జాతీయ కోశాధికారి రాజగోపాల్

సంసోను, హుస్సేన్, రాంబాబు, రామకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 8వ వార్డు 11,12 వీధుల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తెదేపా శ్రేణులతో కలిసి వెళ్లి ప్రజలకు అధికారంలోకి వస్తే ఇచ్చే పథకాలను వివరించడం, ఒక్క ఛాన్స్ తో జగన్ రెడ్డి చేసిన మోసాన్ని, ప్రజలపై వేసిన పన్నుల భారం, అప్రకటిత విద్యుత్ కోతలు, కరెంటు ఛార్జీలు పెంపు, ఆర్టీసీ ఛార్జీల పెంపులతో సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలను అన్ని విధాల ఆదుకుంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు వార్డు కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, గెల్లా వైకుంఠేశ్వరరావు, చేదులాపురి సైదా, చిలుకూరి వెంకటేశ్వర్లు, కేళీ నాగేశ్వరరావు, శ్రీను, చిలుకూరి శివ, ఆళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని ఏడవ వార్డు కొత్త బస్టాండ్ నందు బుధవారం నాడు భవిష్యత్తు

గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు,తెదేపా మహిళ నేతలు తెదేపా నేతలతో కలిసి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అందజేశారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నందిగామ బస్టాండ్ లో బస్సు లో ఉన్న ప్రయాణికులకు మేనిఫెస్టో కరపత్రాలను అందజేయడం జరిగిందన్నారు. గ్యాస్ సిలిండర్లు పూర్తిగా ఉచితం అలాగే జిల్లా పరిధిలో ప్రతి మహిళకి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నారు. రాష్ట్రంలో పరిస్థితి చూస్తే ఈ సైకో పాలనలో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయి ప్రజలందరూ కూడా మళ్లీ ఇంకోసారి తప్పు చేయడానికి సిద్ధంగా లేరని,చంద్రబాబు నాయుడు మాత్రమే ఈ రాష్ట్రాన్ని బాగు చేస్తారని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీలర్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.